తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
ఆదివారం
30 మార్చి 2024
పేజీలు : 08




మెయిన్‌లోకి..

## కొడంగల్ ప్రజలు ఆదేశిస్తే...
# క్షణంలో పరిష్కరిస్తా

## పార్లమెంట్‌లో వక్స్ బోర్డ్ బిల్లును వ్యతిరేకించిన రాహుల్ గాంధీ

- అసెంబ్లీలో తాను అక్బరుద్దీన్ ఓవైసీ బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడాం
- అభివృద్ధి కోసం ఇతరుల దగ్గర బిక్షాటన చేయవలసిన అవసరం లేదు
- మైనారిటీలకు కీలకమైన పదవులు
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

**వికారాబాద్ జిల్లా బ్యూరో మార్చి 29 (జనం సాక్షి) :** ప్రభుత్వం ఇచ్చిన రంజాన్ చివరి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిహార్ధకానికి గురి అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్య పార్టీని హిందూ ముస్లింల మధ్య కొట్లాట పెట్టి ఎన్నికల్లో ఓట్లేసుకొని లబ్దిపొందే కాదని కాదని అన్నారు. పార్లమెంటులో వక్స్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ పోరాటం చేస్తే అసెంబ్లీలో అక్బరుద్దీన్ ఓవైసీ కంటే ముందు తాను బిల్లుకు వ్యతిరేకంగా మాట్లాడినట్లు తెలియజేశారు. నెహ్రూ నుంచి ఇందిరాగాంధీ వరకు కాంగ్రెస్ పార్టీలో మైనారిటీలకు ప్రముఖ స్థానాన్ని కల్పిస్తూ అధిక ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలియజేశారు. హిందూ ముస్లింల మధ్య తగాదా పెట్టి దేశాన్ని మూడు ముక్కలు చేసే పార్టీల పట్ల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

➤ మిగతా 2లో..

## సీఎం స్వామివారికి శేష పట్టు వస్త్రాలు సమర్పణ

- ఆలయంలో ప్రత్యేక పూజలు
- వేద పండితుల ఆశీర్వచనాలు

కష్టమైన నష్టమైన ప్రజలు నా వెంటే ఉన్నారు.. రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేశారు. వారి సమస్యల పరిష్కారం కోసం ఎవరినో అడుక్కోవలసిన అవసరం లేదు. తమ సమస్యలను పరిష్కరించాలని ప్రజలు తనను ఆదేశిస్తే వారికున్న సమస్యలను పరిష్కరించి అన్ని సమకూరుస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీ మహాలక్ష్మి వెంకటేశ్వర స్వామి వారికి బ్రహ్మోత్సవాల్లో భాగంగా పట్టు వస్త్రాలు సమర్పించిన అనంతరం మైనార్టీ సోదరులకు ఇచ్చే ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముందుగా ముఖ్యమంత్రి మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

## మతసామరస్యతల కలయిక ఇఫ్తార్ విందు

- పండుగను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
- మైనార్టీ సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు
- తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ మహేందర్ రెడ్డి



**తాండూరు. మార్చి 29(జనంసాక్షి) :** మతసామరస్యతల కలయికలకు ఇఫ్తార్ విందులు వేధికగా నిలుస్తాయని తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం తాండూరు పట్టణంలో నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మహేందర్ రెడ్డి హాజరయ్యారు. మైనార్టీ నేతలతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు.ముస్లిం సోదరులకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్షలను విరమింప జేశారు. ఈ

➤ మిగతా 2లో..

## యూసఫ్ ఖాన్ ఆధ్వర్యంలో రంజాన్ కిట్లు

### ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఆర్బీఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి



**తాండూరు మార్చి 29(జనంసాక్షి) :** పవిత్ర రంజాన్ సందర్భంగా పేద ప్రజలకు రంజాన్ కిట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. శనివారంయూసఫ్ ఖాన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ముఖ్య కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుయ్యని శ్రీనివాస్ రెడ్డిల చేతుల మీదుగా రంజాన్ కిట్లు పేదలకు పంపిణీ చేశారు. పవిత్ర రంజాన్ సందర్భంగా పేద ప్రజలకు రంజాన్ కిట్లు యూసుఫ్ ఖాన్ ఆధ్వర్యంలో అందజేయడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మైనార్టీ సోదరులు తదితరులు ఉన్నారు.



2

## ప్రతి గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

చేవెళ్ల సిఐ భూపాల్ శ్రీధర్



2

## చిన్నారుల మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

- ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు మరణించడం చాలా బాధాకరం
- అంత్యక్రియల్లో పాల్గొని మృతులకు పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి




2

## లయన్స్ క్లబ్ హొప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థినికి ఆర్థిక చేయూత

# చిన్నారుల మృతికి సంతాపం తెలిపిన ఎమ్మెల్యే

- ఒకే కుటుంబంలో ముగ్గురు చిన్నారులు మరణించడం చాలా బాధాకరం
- అంతక్రియల్లో పాల్గొని మృతులకు పూలమాలవేసి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే కసిరెడ్డి



**తలకొండపల్లి మార్చి 29(జనంసాక్షి):** ఎంతో భవిష్యత్తు ఉన్న చిన్నారులు సాయికృష్ణ, గౌతమ్, మధుప్రియ, లు విష ఆహారం తిని నిద్రలోనే ముగ్గురు చిన్నారులు మరణించడం చాలా బాధాకరమైన విషయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు.శనివారం తలకొండపల్లి మండలంలోని మెదక్ పల్లి గ్రామంలో విష ఆహారం తిని మరణించిన ముగ్గురు చిన్నారుల మృతికి సంతాపం వ్యక్తపరుస్తూ, మృతదేహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తక్షణ సహాయంగా రూ,10 వేలు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..అవురు చింతల చెన్నయ్య రజిత,లు పిల్లలే తమ జీవితంగా ఎంతో కష్టపడి చదివించుకుంటూ, అల్లారుముద్దుగా పెంచుకొని జీవనం సాగిస్తున్న తరుణంలో విధి వింత నాటకంతో ముగ్గురు చిన్నారులు విష ఆహారం తిని మరణించడం మనసు కలచివేసిందని అన్నారు.దేవుడు ఆ కుటుంబానికి తీవ్ర పుత్రశోకాన్ని మిగిల్చాడని అన్నారు.ముగ్గురు పిల్లలు ఒకే కుటుంబంలో మరణించడం కుటుంబానికి తీరని లోటని అన్నారు. కుటుంబంలో ఏవైనా తగువులు ఉంటే పెద్దమనుషుల సమక్షంలో కూర్చొని పరిష్కరించుకోవాలి కానీ ఇలాంటి చర్యలకు పూనుకోకూడదని జీవితం చాలా విలువైనదని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ అల్వాల్ రెడ్డి,కసిరెడ్డి విజేందర్ రెడ్డి,విష్ణు గౌడ్,నరేందర్ గౌడ్,దరువుల శంకర్,నాయకులు డేవిడ్,రేణు రెడ్డి,నరేష్ గౌడ్, తిరుపతయ్య, అంజయ్య, శ్రీను,గణేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉత్తమ విద్యార్థినికి ఆర్థిక చేయూత

**శేరిలింగంపల్లి, మార్చి 29 (జనంసాక్షి) :** సమాజ ఎదుగుదల విద్యా ప్రాప్తితోనే ముడిపడి ఉందని లయన్స్ క్లబ్ హెూప్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు శేరిలింగంపల్లి నియోజక వర్గం చందానగర్‌లో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇదే ప్రాంతానికి చెందిన కార్తీక్ అనే విద్యార్థి 10వ తరగతి చదువుతూ చదువులో బాగా రాణిస్తున్నప్పటికీ ఆర్థిక కారణాలు అడ్డంకిగా మారడంతో చదువులో ఇబ్బందిని ఎదుర్కొంటున్న విషయాన్ని తెలుసుకున్న లయన్స్ క్లబ్ హెూప్ సేవా సంస్థ సదరు విద్యార్థికి ఆర్థికచేయుతను అందించడానికి ముందుకు రావడం జరిగిందని, ఇందులో భాగంగానే 25 వేల రూపాయల ఆర్థిక ప్రోత్సాహాన్ని అందజేయడం జరిగిందన్నారు. ఈ మేరకు 25 వేల రూపాయల చెక్కును విద్యార్థి కుటుంబ సభ్యులకు కొండా విజయ్ అందించారు. ఇందులో భాగంగా కొండా విజయ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో విద్య అందరికీ సమాన అవకాశాలు కల్పిస్తుందని, పేదరికాన్ని కారణభూతంగా చూపిస్తూ ఎవరు చదువుకు దూరం కాకూడదని తమ ప్రధాన ధ్యేయమన్నారు. ప్రతి విద్యార్థి చదువుకోవడం ద్వారా వ్యక్తిగత వికాసం, సామాజిక విజ్ఞానాన్ని అందుపుచ్చుకున్నప్పుడే ఆ సమాజ ఎదుగుదల, దేశ అభ్యున్నతి సాధ్యపడుతుందని తెలిపారు. అందుకే పేద, ధనిక అనే భేదం లేకుండా ప్రతి ఒక్కరూ విద్యారంగంలో రాణించడం ద్వారా వారి కుటుంబ ఎదుగుదలకు మూలస్తంభంగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. తమ లయన్స్ క్లబ్ ద్వారా ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేద వర్గాలకు ఇప్పటికే అనేక హితోదిక సహాయ సహకారాలు అందించడం జరిగిందన్నారు. నిరుపేదలకు చేయూతనందించడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగానే ఇప్పటికే ఎన్నో కార్యక్రమాలను చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇక ముందు కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరిన్ని చేపడతామని, లయన్స్ క్లబ్ అంటేనే సేవా కార్యక్రమాలకు చిరునామా అని కొండా విజయ్ కుమార్ అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ డిస్టిక్ ట్రెజరర్ మర్రి ప్రవీణ్, డిస్టిక్ క్యాబినెట్ సెక్రటరీ లయన్ శ్రీధర్, రీజియన్ అధ్యక్షుడు కరుణాకర్ గౌడ్, లయన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వేలాది భక్తులచే తైలాభిషేకాలు అందుకున్న ఎన్కతల శ్రీశనీశ్వర స్వామి

**మోమిన్ పేట మార్చి 28( జనం సాక్షి) :** వేలాది భక్తులచే సామూహిక తలాభిషేకాలు అందుకున్నఎన్కతల ఈ శనీశ్వర స్వామికి భక్తులు తండోపదండాలుగా తరలివచ్చి సామూహిక తలాభిషేకాలు నిర్వహించారు శనివారం శని అమావాస్య పురస్కరించుకుని మోమిన్ పేట మండల పరిధిలో ఉన్నటువంటి శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో ఉన్నటువంటి శ్రీ శనీశ్వర స్వామికి నల్లని నువ్వుల నూనె నల్లని గుడ్డ ప్రత్యేక తైలాభిషేకాలు నిర్వహించారు తెల్లవారుజామున నాలుగు గంటల నుండి ప్రారంభమైన సామూహిక తైలాభిషేకాలు రాత్రి వరకు జరిగాయి ఎన్కతల శ్రీ శనీశ్వర స్వామికి శని అమావాస్య రోజు తైలాభిషేకాలు నిర్వహిస్తే మనిషికి పట్టిన శని వీడుతుందని భక్తుల నమ్మకం శని త్రయోదశి శని అమావాస్య శనీశ్వరునికి అతి ప్రీతి అయిన రోజు కావున శని అమావాస్య ఉన్నందున భక్తులు వేలాది సంఖ్యలో తరలివచ్చారు భక్తులకు



ఇలాంటి ఇబ్బంది పలిచకుండా దేవాదాయ శాఖ ఈవో నరేందర్ అన్ని ఏర్పాట్లు చేశారు మోమిన్ పేట సిఐ వెంకట్ ఆధ్వర్యంలో నవాబుపేట మోమిన్ పేట మర్పల్లి వికారాబాద్ ఎస్ఐలు, ఏఎస్ఐ హెడ్ కానిస్టేబుల్, కానిస్టేబుల్‌లతో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు జాగ్రత్తగా పోలీస్ బందోబస్తు నిర్వహించారు

## శ్రీ అఖిలభారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం





**మోమిన్ పేట మార్చి 29 (జనం సాక్షి) :** దైవ దర్శనానికి వచ్చిన ఏ ఒక్క భక్తుడు ఆకలితో అలమటించకూడదని ప్రతి ఒక్కరూ కడుపు నిండా భోజనం చేసి వెళ్లాలని శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఫౌండర్ లు పేర్కొన్నారు శనివారం మండల పరిధిలోని ఎన్కతల శంకర్ భారతి మహారాజ్ ఆశ్రమంలో శని అమావాస్య పురస్కరించుకుని వచ్చిన వేలాది భక్తులకు ట్రస్టు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు మాట్లాడుతూ ప్రతి శని అమావాస్య శని త్రయోదశి రోజున శ్రీ అఖిల భారత అయ్యప్ప సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని సంఘ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఫౌండర్లు ఎం రాజేందర్ గౌడ్ టి శ్రీనివాస్ డి ప్రకాష్ సిద్ధ రామమూర్తి తెలంగాణ జాయింట్ సెక్రెటరీ కోణారెడ్డి తెలంగాణ కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ఆకుల సతీష్ శబరి శ్రీనివాస్ రెడ్డి మర్రి కృష్ణారెడ్డి తదితరులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు



## మతసామరస్యతల కలయిక ఇఫ్తార్ విందు

సందర్భంగా తెలంగాణ రాష్ట్ర చీఫ్ విఫ్ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ రంజాన్ మాసం అత్యంత పవిత్రమైందని అన్నారు. ఈ మాసంలో జరుపుకునే ఇఫ్తార్ విందులలో అన్నివర్గాల ఆత్మీయ కలయిక, మతసామరస్యతను చాటుతుందన్నారు. ఏ పండుగల సారమైన శాంతి సౌభ్రత్వమే అన్నారు. అందరు కలిసి మెలసి సోదర భావంతో ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సీనీయర్ నాయకులు కరణం పురుషోత్తంరావు, బీసీ కమీషన్ మాజీ సభ్యులు శుభప్రద్ పటేల్, మైనార్టీ నాయకులు అబ్దుల్ రవూఫ్, అప్పూ(నయూం), యూసుఫ్ ఖాన్, ముస్తఫా పటేల్, యువనాయకులు బిర్కడ్ రఘు, శివానంద్, అశోక్, పలువురు మైనార్టీ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ ప్రజలు ఆదేశిస్తే.... పరిష్కరిస్తా..!!

2009 నుంచి 2025 వరకు కొడంగల్ ప్రజలంతా కష్ట నష్ట సుఖాల్లో తన వెన్నంటే ఉన్నారని ఏవైనా సమస్యలు ఉంటే ఎవరి దగ్గరకు వెళ్లి పరిష్కరించుకోవలసిన అవసరం లేదని ప్రజలు ఆదేశిస్తే ఒక్క సంతకంతో వారి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సంవత్సర పరిష్కారం కోసం ప్రజలు ఎవ్వరు హైదరాబాద్ కు రావలసిన అవసరం లేదని ఆర్జి పెట్టుకోవలసిన అవసరం లేదని స్థానిక నాయకుల ద్వారా చిట్టి రాసి పంపిస్తే తక్షణమే వారి సమస్యను పరిష్కరిస్తానని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా సర్వాధికారాలు తమకున్నాయని కొడంగల్ ను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని అన్నారు. రాష్ట్రంలో పదవులు కోల్పోయిన కొందరికి దుఃఖం ఉంటుందని వారేదో మాట్లాడుతుంటారని వారిని పట్టించుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. ఇప్పటివరకు కుర్చీలను పట్టుకొని కూర్చున్న నాయకుల కుర్చీలు ఖాళీ అయితే బాధలో ఏవో మాట్లాడుతుంటారని అన్నారు. కొడంగల్ మైనార్టీల అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐదు కోట్ల రూపాయలు మంజూరు చేశారని మైనార్టీ నాయకులు తెలియజేశారు. షాదీ ఖానా కోసం రెండు కోట్లు మండలాల వారీగా ఒక్కొక్క కోటి రూపాయలు మంజూరు జరిగిందని అన్నారు వక్స్ బోర్డ్ బిల్లుకు వ్యతిరేకంగా అసెంబ్లీలో తీర్మానం ప్రవేశపెట్టి కేంద్ర ప్రభుత్వానికి పంపాలని మైనార్టీ సోదరులు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు అలాగే షాది ఖానా కోసం ఎకరం స్థలం కేటాయించాలని బొమ్మిరాస్పేట్ కొత్తూర్ మండలాల్లో వక్స్ భూములు మైనారిటీల అవసరం కోసం కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సోదరులతో పాటు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రతి గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**చేవెళ్ల, మార్చి 29 (జనంసాక్షి):** ప్రతి గ్రామంలో నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సీఐ భూపాల్ శ్రీధర్ అన్నారు. చేవెళ్ల మున్సిపాలిటీ పరిధిలోని ఊరెళ్ల వార్డులో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం మాజీ వైస్ ఎంపీపీ, ఊరెళ్ల మాజీ ఎంపీటీసీ కర్నె శివప్రసాద్ రూ. 1లక్ష చెక్కును సీఐకి అందజేశారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ... నేరాలను రాత్రి వేళలో దొంగతనాలను అరికట్టేందుకు ప్రతి గ్రామంతో పాటు ప్రతి ఇంటికి వీలైనంత వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు. గ్రామాల్లో దొంగతనాలు జరిగినప్పుడు పట్టుకునేందుకు సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడుతాయన్నారు. యువత ఈ మధ్యకాలంలో డ్ మత్తు పదార్థాలకు బానిసలై జీవితాలను నాశనం చేసుకుంటున్నారని, తల్లిదండ్రులు పిల్లల పట్ల శ్రద్ధ తీసుకోవాలన్నారు. యువత క్రీడలపై ఆసక్తి చూపాలన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు ముందుకు వచ్చిన శివ ప్రసాద్ ను సీఐ అభినందించారు. ఈకార్యక్రమంలో ఎస్సైలు సంతోష్ రెడ్డి, శిరీష, మాజీ సర్పంచులు ఎండీ జహంగీర్, ఊరడి నర్సింలు, బిజేపీ మండల అధ్యక్షులు అత్తెల్లి అనంత్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ విఠలయ్య, బూత్ అధ్యక్షులు కరుణాకర్, పవన్, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## మనస్థాపంతో వివాహిత మహిళ ఆత్మహత్య



**రాజేంద్రనగర్, మార్చి29(జనం సాక్షి) :** భార్య భర్తల మధ్య విభేదాలతో వారి ఆత్మహత్య చేసుకున్న ఘటన అత్తాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అత్తాపూర్ ఇన్స్పెక్టర్ నాగన్న ప్రకారం తీన్ గుండు హనుమాన్ ఆలయం అత్తాపూర్ లో పింకీ అనే అమ్మాయి మెహదీ డిజైన్ చేస్తూ జీవనం గడుపుతుంది. కోర్టు రిజిస్టర్డ్ మ్యారేజ్ ద్వారా వివాహం చేసుకుంది. ఇటీవలే తల్లిదండ్రుల సమక్షంలో వివాహం చేసుకోవాలని నిర్ణయించుకుని డబ్బు సంపాదిస్తుంది. భార్యాభర్తల మధ్య విభేదాలతో మనస్పపం చెందిన పింకీ ఫ్యానుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. సమాచారం తెలుసుకున్న అత్తాపూర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# అన్నిదానాలకన్న అన్నదానం గొప్పది...అన్నం పరబ్రహ్మ స్వరూపం

## మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్ నాయక్



తాండూరు మార్చి 29(జనంసాక్షి) అత్యంత మహిమాన్వితురాలు కట్టమైసమ్మ తల్లిఅని మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ విఠల్ నాయక్ పేర్కొన్నారు. శనివారం అమావాస్య సందర్భంగా తాండూరుకు చెందిన అలంపల్లి ప్రకాష్ దంపతుల సహాకారంతో 29వ సారి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి చైర్మన్ విఠల్ నాయక్ వినాయక్ , సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఎండి డాక్టర్ చందునాయక్, వైద్య బృందంతో కలిసి హాజరయ్యారు. ముందుగా దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. భక్తులకు వారి చేతుల మీదుగా అన్నదానం చేశారు. ఈ సందర్భంగా విఠల్ నాయక్ ,ఆసుపత్రి వైద్యులు మాట్లాడుతూ పాతకుం టలో వెలసిన కట్ట మైసమ్మ ఎంతో మహిమాన్వితురాలు, గట్టి సంకల్పంతో అమ్మవారిని వేడుకుంటే కోరిన కోరికలు నెరవేరుతాయని తెలిపారు. అమ్మవారి కృప ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. అదేవిధంగా తెలుగు నూతన సంవత్సర శ్రీ విశ్వా వసు నామ ఉగాది పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఫ్లోర్ లీడర్ శోభారాణి, నాయకులు సంజీవరావు, సుభాష్, నర్సింలు, వేణు, సుధాకర్, నాగప్ప, శ్యాంప్రసాద్, రాములు, జే.సుధాకర్, మహిళలు పాల్గొన్నారు.



## మజీద్ ఏ ఆక్స ఎంహెచ్ఆర్ కాలనీలో ఘనంగా ఇఫ్తార్ విందు

**అల్వాల్, మార్చి29(జనంసాక్షి):** పవిత్ర రంజాన్ సందర్భంగా మజీద్ ఏ ఆక్స ఎం హెచ్ ఆర్ కాలనీలో ఘనంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై విందు లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ, రంజాన్ పవిత్రతను గుర్తుచేసుకుంటూ సామరస్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరాన్ని వివరించారు. మతసామరస్యానికి ఈ తరహా కార్యక్రమాలు దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఇఫ్తార్ విందులో కార్పొరేటర్ రాజ్, జితేంద్రనాథ్, బొబ్బిలి సురేందర్ రెడ్డి, ఇసాక్ ఖాన్, షేక్ గౌస్, అక్రమ్ పాషా, మహమ్మద్ గౌస్, షంషీర్ ఖాన్, దిడ్ల స్వామి, శ్రీశైలం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే

**మల్కాజిగిరి,మార్చి29(జనంసాక్షి) :** మౌలాలిలో కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు మోహన రాజు ఆధ్వర్యంలో స్థానిక ముస్లిం పెద్దలు కమర్ భాయ్ కలిసి నిర్వహించిన ఇఫ్తార్ విందుకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ముఖ్య అతిథిగా హాజర య్యారు, ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత రావు మాట్లాడు తూ, గంగా జమున తెహజీబ్ లాగే హిందూ ముస్లిం భాయ్ భాయ్ అనే విధంగా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలిచిందనీ అన్నారు,అనంతరం తెలంగాణ హిందూ సోదరులకు ఉగాది శుభాకాంక్షలు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్ యాదవ్, బీ కే శ్రీనివాస్, సత్తార్ భాయ్, కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు వినోద్ యాదవ్, మైనారిటీ నాయకులు ఫరీద్ భాయ్, షకీల్, ఫరూక్, ఖుద్దూస్, క్రాంతి, దాస్, ఇస్తారీ తదితరులు పాల్గొన్నారు.

## 5.81లక్షలకు మాంస వ్యర్థాల వేలంపాట

**తుర్కయంజాల్ మార్చి 29 (జనం సాక్షి )**

తుర్కయంజాల్ పురపాలక సంఘ పరిధిలోని చికెన్, ఇతర మాంస వ్యర్థాల సేకరణకు శనివారం వేలం పాట నిర్వహించారు. కమిష నర్ అమరేందర్ రెడ్డి సమక్షంలో ఈ వేలంపాట జరిగింది. వేలం పాటలో రూ.5.81లక్షలకు అల్జాన్ ఎంటర్ ప్రైజెస్ అధినేత షబ్బీర్ ఈ కాంట్రాక్టును దక్కించుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ అమరేందర్‌రెడ్డి మాట్లాడుతూ నిబంధనలకు లోబడి వ్యర్థాలను స్వీకరించి, ప్రాసెసింగ్ పరిశ్రమలకు తరలించాలన్నారు, లేదంటే వేలం రద్దు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీధర్‌రెడ్డి, ఆర్వో శ్రీనివాస్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ప్రవీణ్‌కుమార్, పలు చికెన్ సెంటర్ల యజమానులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలుగు దేశం పార్టీ అవిర్భావ దినోత్సవం

**మల్కాజిగిరి, మార్చి 29 (జనంసాక్షి) :**

మాల్కాజిగిరి నియోజికవర్గం, మౌలాలీ డివిజన్‌లో బత్తిని నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో పాత సఫిల్‌గూడ దర్గ మరియు మల్కాజిగిరి మున్సిపల్ కార్యాలయం వద్ద తెలుగు దేశం పార్టీ 43వ అవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా టిఎన్ టియుసి జాతీయ అధ్యక్షులు రామ్మోహన్ పాల్గొని పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బత్తిని నరసింహ గౌడ్, చింతల నరేష్ ముదిరాజ్, ప్రణయ్ చంద్ర, వెంకటరమణ, బాలరాజ్ యాదవ్, అంజిరెడ్డి, కృష్ణ, జీలా రాములు, రమణయ్య, పరమేశ్, మౌలాలీ, అన్వేష్, అవినాష్ రెడ్డి మరియు పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## మున్సిపల్ అభివృద్ధికి అందరు సహకరించాలి

### టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ రైతుబంధు అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి



**తుర్కయంజాల్ మార్చి 29 (జనంసాక్షి) :** తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని గృహ, వాణిజ్య సముదాయాల యజమాను లు తమ ఆస్తిపన్నును సకాలంలో చెల్లించి పట్టణ అభివృద్ధికి తమవంతు సహాయసహకారాలు అందించాలని రంగారెడ్డి జిల్లా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు వంగేటి లక్ష్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం తన నివాసంలో తొర్రూరులోని వాణిజ్య సముదాయాల ప్రాంగణానికి సంబంధించి రూ.73వేల ట్యాక్స్‌ను మున్సిపల్ సిబ్బందికి చెల్లించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ప్రజలు తమ ఇంటి, వాణిజ్య పన్నులను సకాలంలో చెల్లించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది అర్చన, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాస శివరాత్రి పూజలు

**శామీర్ పేట జనం సాక్షి):** ఘనంగా మాస శివరాత్రి పూజలను నిర్వ హించారు. మండల కేంద్రం శామీర్ పేట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి ఆలయంలో (శివాలయం) ఆలయ ప్రధాన అర్చకులు గడియారం మురళీధర్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. స్వామి వారికి రుద్రాభి షేకం, అర్చన, హారతి, మంత్ర పుష్పం నిర్వహించారు. శామీర్ పేటకు, తూము కుంటకు చెందిన భజన మండలి సభ్యులు భక్తి గీతాలు ఆలపించారు. భక్తుల సహకారంతో అన్న దానం చేపట్టగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదం స్వీకరించారు.

## చలివేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి,మార్చి29(జనంసాక్షి) :** పాదచారులు వాహనదారులు ప్రధాన చౌరస్తాలలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోనీ నే రెడ్ మెట్, వినాయక నగర్, ఆనంద భాగ్, మౌలాలి, ఆర్టీసీ కాలనీ, సఫిల్ గూడా, గౌతమ్ నగర్, మల్కాజిగిరి చౌరస్తాలలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ఆదేశానుసారం స్థానిక నాయకులు చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. శనివారం ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన రజితపరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ మార్చి 29 ( జనం సాక్షి):** ఉప్పల్ డివిజన్ లోని శేషసాయినగర్ లో ఉచిత వైద్య శిబిరాన్ని కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి గారు ప్రారంభించారు. శనివారం శేషసాయినగర్ కాలనీ సంక్షేమ సంఘం, ఏ శ్రీనివాస్ రెడ్డి,పవన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ రజితపరమేశ్వర్ రెడ్డి గారు హాజరయ్యారు.ఈ సందర్భంగా నిర్వాహకులను రజితపరమేశ్వర్ రెడ్డి అభినందించారు. కార్యక్రమంలో ఎం మోహన్ రెడ్డి, నరసయ్య , భీమ నాయక్, వెంకటేశ్వర్ రెడ్డి గారు, విప్లవ్ రెడ్డి,ప్రశాంత్,నరసింహారెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సందీప్,యాదవ్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, హనుమంతరావు,హనుమంత్,రఘు,రంగుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రంలను ప్రారంభించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**అల్వాల్, మార్చి 29(జనంసాక్షి):** మచ్చ బొల్లారం ప్రాంతంలోని సెలెక్ట్ టాకీస్, ప్రభుత్వ పాఠశాల వద్ద చలివేంద్రములను మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ప్రారంభించా రు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, వేసవి కాలంలో ప్రజలకు దాహార్తి నుండి ఉపశమనం కల్పించేందుకు చలివేంద్రములు ఎంతో సహాయపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం డోలి రమేష్ పవన్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించబడింది కార్యక్రమంలో ఢిల్లీ పరమేష్, చరణ్ గిరి, శోభన్ బాబు, నార్ల సురేష్, రవీందర్ రెడ్డి, రాజు, ప్రశాంత్ రెడ్డి, మహేష్, సతీష్, రేవంత్ రెడ్డి, జావిద్, మహిళా నాయకురాలు సులోచన, హరిత స్వరూప పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల చైతన్య యాత్రకు అల్వాల్‌లో ఘన స్వాగతం




**అల్వాల్, మార్చి 29(జనంసాక్షి):** తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఉద్యమకారులకు ఇచ్చిన హామీ మేరకు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని, పెన్షన్‌లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గ్రేటర్ హైదరాబాద్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చైతన్య బస్సు యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా అల్వాల్ ఉద్యమకారుల ఫోరం సభ్యులు ఉద్యమకారులకు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం చైర్మన్ చీమ శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ పట్లోళ్ల సురేందర్ రెడ్డి, మల్కాజ్గిరి ఉద్యమకారుల ఫోరం అధ్యక్షుడు పుట్నాల కృష్ణ, శోభన్ బాబు, డోలి సుధీర్, సంతోష్, సతీష్, వెంకటేష్ యాదవ్, జామా మహేందర్, సుకన్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై కాషాయపు జెండాను ఎగురవేయాలి

### బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం



**తాండూరు మార్చి 29(జనంసాక్షి) :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని హైందవ సోదరులు ప్రతి ఒక్కరి ఇంటిపై కాషాయపు జెండాను ఎగురవేయాలని బిజెపి పట్టణ అధ్యక్షులు నాగారం మల్లేశం పిలుపునిచ్చారు. ముందుగా ప్రతి ఒక్క హైందవ సోదర సోదరీమణులకు నూతన సంవత్సర విశ్వా వసు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి ఒక్క హైందవ సోదర సోదరీమణులు తమ తమ ఇంటి పైన, వ్యాపార సముదాయాల పైన కాషాయపు జెండాను ఎగరవేయవలసిందిగా కోరారు. నాగారం నరసింహులు కాంపౌండ్ లో కశాయపు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో నాగారం శ్రీశైలం, కోడూరు వినోద్ కుమార్, పటేల్ విజయ్ కుమార్, మోహన్ రాథోడ్, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయండి

### ఏఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బాలరాజు

**శంషాబాద్, మార్చి 29 (జనంసాక్షి) :** శంషాబాద్ లో ఏప్రిల్ 21 22 తేదీలలో జరిగే భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాలుగవ మహాసభలను విజయవంతంగా నిర్వహించాలని ఏఐటీయూసీ జిల్లా నాయకత్వానికి జిల్లా కార్మిక వర్గానికి ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ బాలరాజు రాష్ట్ర అధ్యక్షులు ఎండి యూసుఫ్ పిలుపునిచ్చారు.ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే రామస్వామి ఆధ్వర్యంలో శనివారం శంషాబాద్ పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో మాట్లాడుతూ జిల్లాలో అసంఘటిత రంగంలో పనిచేసే కార్మికులు లక్షల మంది ఉన్నారు. వారందరిని ఏఐటియుసిలోకి ఆహ్వానించి మండలాలు వారీగా కమిటీలు వేసి కార్మిక వర్గాన్ని ఐక్యం చేయాలని పిలుపునిచ్చారు.భవన నిర్మాణ కార్మిక రంగంలో పనిచేస్తున్న అధిక శాతం కార్మికులు ఇతర రాష్ట్రాల నుండి వలస వచ్చిన కార్మికులేనని వారు తెలిపారు.వలస కార్మికుల సమస్యల పైన ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహించి న్యాయం జరిగే విధంగా పోరాటాలు నిర్వహించాలన్నారు.ఏఐటియుసి పోరాటాల ఫలితంగా వచ్చిన చట్టాలను నరేంద్ర మోడీ ప్రభుత్వం తుంగలో తొక్కి తీవ్రమైన




అన్యాయం చేసింది. నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు దేశ కార్మిక వర్గంతో కలిసి పోరాడాలని పిలుపునిచ్చారు.

భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయడంలో జిల్లా నాయకత్వం కృషి చేయాలన్నారు.ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు, జిల్లా అధ్యక్షులు కే రామస్వామి, వర్కింగ్ ప్రెసిడెంట్ సామిడి శేఖర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి.దత్తు నాయక్, కే చందు యాదవ్,ఎం శ్రీను, టి నరసింహారెడ్డి.కన్య నర్సింహారెడ్డి, దాసరి ప్రసాద్నర్రగిరి .కేతరాజు నరసింహ. సక్రు నాయక్ .స్వామి తుపాకుల రాములు నరేందర్ బండి నరసింహ, వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో మండల పూజ

**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్ నగర పరిధిలోని శ్రీ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో కొలువు తీరిన శ్రీ అమరలింగేశ్వర స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ పోచమ్మ తల్లి దేవాలయంలో మండల పూజ మహోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఈ సందర్భంగా బోడుప్పల్ నగర పరిధిలోని 10వ డివిజన్ శ్రీ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలోని శ్రీ అమరలింగేశ్వర స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట జరిగే 41 రోజులు పూర్తయిన సందర్భంగా మండల పూజ మహోత్సవం జరిగింది. మండల పూజ మహోత్సవంలో భాగంగా శనివారం స్వామివారలు, అమ్మవారికి అభిషేకాలు, హెూమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలు దేవాలయ ఆలయ కమిటీ, కాలనీ అసోసియేషన్ ఆధ్వర్యంలో కన్నుల పండుగ జరిపించారు. వేద పండితుల వేద మంత్రోచ్ఛారణల మధ్యన మండల పూజ మహోత్సవం విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామపంచయతీ మాజీ వార్డు సభ్యులు బొమ్మక్ రమేష్, విశిష్ట అతిథి పులకండ్ల జంగారెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీ వెస్ట్ బాలాజీ హిల్స్ కాలనీ



అధ్యక్షులు చింతల శ్రీనివాస్ రెడ్డి, దేవాలయ కమిటీ అధ్యక్షులు దేవేందర్ మిత్తల, దేవాలయ ప్రధాన కార్యదర్శి బట్టు దేవేందర్, కాలనీ ప్రధాన కార్యదర్శి బట్టు చంద్రశేఖర్, దేవాలయ కమిటీ ఉపాధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, చేవెళ్ల శంకర్, చేవెళ్ల శ్రీనివాస్, బోడుప్పల్ 10వ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ చింతల విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, రేఖ, నవీన్, సంగీత, పెసర దేవేందర్, శివేష్ మిత్తల్, బాల పోచయ్య, అరవింద్ రెడ్డి, సునీత, గీతాంజలి, గీత, శారదాంబ, కృష్ణ కుమారి, వాణి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## హెూరా హెూరిగా పెద్దేముల్ తై బజార్ వాటర్ ఫిల్టర్ వేలం

**పెద్దెముల్ మార్చ్ 29,(జనం సాక్షి) :**గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణంలో, పంచాయతీ కార్యదర్శి లాలప్ప ఆధ్వర్యంలో తై బజార్ వాటర్ ఫిల్టర్ వేలంపాట హెూరా హెూరిగా సాగింది. గతంలో ఎన్నడి లేని విధంగా వేలంపాటలో గ్రామస్తులు పాల్గొని గ్రామపంచాయతీకి ఐదు లక్షలు ఆదాయం సమకూర్చారు. గత సంవత్సరంలో తై బజార్ ను గ్రామానికి చెందిన సిహెచ్.రంగయ్య 96 వేలకు వేలంపాటలో దక్కించు కోగా ఈ సంవత్సరం 1,90,600 కు కైవసం చేసుకున్నాడు. అలాగే వాటర్ ఫీల్టర్ గత సంవత్సరంలో 1.40,000 వేల రూపాయలు ఉండగా ఈ సంవత్సరం ఊహించని రీతిలో 3 లక్షల 5,500 కు గ్రామానికి చెందిన బోయిని వెంకటయ్య వాటర్ ఫిల్టర్ ను కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శు లాలప్ప మాట్లాడుతూ గ్రామంలోని తై బజార్, వాటర్ ఫీల్టర్లకు వేలంపాట వేయగా గ్రామస్తులు వేలంపాటలో అధిక సంఖ్యలో పాల్గొన్నారఅని తెలిపారు. ఈ వేలం పాటలో వాటర్ ఫిల్టర్ దక్కించుకున్న బోయిని వెంకటయ్యకు.అలాగే సిహెచ్ రంగయ్య కు పలు సూచనలు చేశారు. అనంతరం వేలంపాటలో వాటర్ ఫిల్టర్ ను దక్కించుకున్న బోయిని వెంకటయ్యను గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కారోబార్ నర్సిరెడ్డి. అంబరయ్య. శ్రీనివాస్. గ్రామస్తులు కోట్పల్లి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శ్రీనివాస్ .మాజీ వార్డ్ మెంబర్. ఇక్బాల్. వెంకటయ్య. రాజు. సిహెచ్ రాములు. సాయిలు తదితరులు పాల్గొన్నారు



## శనీశ్వరునికి ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ జెడ్పిటిసి దంపతులు.

**శంషాబాద్, మార్చి 29 (జనంసాక్షి)** మదనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని శనీశ్వరుని దర్శించుకున్న మాజీ జెడ్పిటిసి దంపతులు. శంషాబాద్ మండలంలోని మదనపల్లిలశని అమావాస్య సందర్భంగా శనీశ్వరుని ఆలయంలో ప్రత్యేక పూజలను శనివారం మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజు దంపతులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండర్ కొయదోరా సుల్తాన్ పల్లి మాజీ సర్పంచ్ దండు ఇస్తారి, హమీదుల్లా నగర్ మాజీ సర్పంచ్ సతీష్ యాదవ్, శ్రీనివాస్, ఆలయ డైరెక్టర్ లు అశోక్ ముదిరాజ్, గుండాల విశ్వనాథం, ప్రభాకర్ గౌడ్,మల్లికార్జున్ యాదవ్, శివ కుమార్ ఈశ్వర్, స్థానిక నాయకులు ఇతరులు పాల్గొన్నారు.

## బుగ్గ రామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

**షాబాద్, మార్చి 29 (జనం సాక్షి):** కొంగుబంగారం కోర్కెలు తీర్చే మహా ప్రసిద్ధి గల స్వామి శ్రీ బుగ్గ రామేశ్వర స్వామి ఆలయం అని ప్రతి ఏటా ఉగాది తెలుగు సంవత్సరం మొదలుకొని స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ చైర్మన్ చేవెళ్ల వెంకటయ్య, దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు అన్నారు. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... ఆదివారం మొదలుకొని స్వామివారి బ్రహ్మోత్సవాలు మొదలవుతాయని మొదటిరోజు ధ్వజారోహణం, సోమవారం రుద్రాభిషేకం, సోమవారం శివతీర్థం వంటి కార్యక్రమాలలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి కృపాకటాక్షాలు పొందగలరని తెలిపారు. రంగారెడ్డి జిల్లా పరిధిలోనే ప్రసిద్ధి గల స్థల పురాణం కలిగిన ఆలయమని ప్రతి ఏటా శ్రీ బుగ్గరామేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు (జాతర) కు భక్తులు వేల సంఖ్యలో వచ్చి స్వామివారిని దర్శించుకుంటారని, భక్తుల సందర్శన అనుగుణంగా ఏటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ మండలి సభ్యు లు, దేవదేవ ధర్మాదాయ శాఖ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ రావు, ఆలయ అర్చకులు జంగం శ్రవణ్ పాల్గొన్నారు.

## నియో గీతాంజలి స్కూల్లో ఘనంగా ఉగాది సంబరాలు



**కూకట్ పల్లి, మార్చ్ 29(జనంసాక్షి):** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని నిజాంపేటలోని నియో గీతాంజలి స్కూల్లో వేడుకలు వైభవంగా జరిగాయి.ఉగాది పండుగను పురస్కరించుకొని విద్యార్థులు పలు రాష్ట్రాల సాంప్రదాయ వస్త్రాలు ధరించి అందర్నీ ఆకట్టుకున్నారు.నియో గీతాంజలి డైరెక్టర్ రమాదేవి ప్రిన్సిపాల్ రఘుబాల లు ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపల్ రఘుబాల స్కూల్ డైరెక్టర్ రమాదేవి మాట్లాడుతూ సాంస్కృతి సాంప్రదాయాలకు పెద్దపీట వేస్తూ ఉగాది పండుగ యొక్క విశిష్టతలను భవిష్యత్ తరాలకు కళ్ళకు కట్టినట్టుగా పండుగ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.ఇందులో భాగంగా ఉగాది పంచాంగాన్ని చదివి వినిపించి అందరికీ ఉగాది పచ్చడిని పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో స్కూల్ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## రివాల్యుయేషన్కు అవకాశం

ఓయూ మార్చి 29 ( జనం సాక్షి): ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఏ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్షా ఫలితాల రివాల్యుయేషన్కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు అధికారులు తెలిపారు. బీఏ లాంగ్వేజెస్ మొదటి, మూడు, ఐదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షల ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. ఈ రివాల్యుయేషను ఒక్కో పేపరుకు రూ.500 చొప్పున చెల్లించి వచ్చే నెల 2వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ఓయూలో సీఎం రేవంత్ రెడ్డికి పాలాభిషేకం



**ఓయూ మార్చి 29 (జనంసాక్షి ):** ఆల్ ఇండియా తెలంగాణ ట్రైబల్ జేఏసీ అధ్యక్షుడు సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద సీఎం రేవంత్ రెడ్డికి, బంజారా ప్రజా ప్రతినిధులు పాలాభిషేకం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ భారతదేశంలో రూ 12 కోట్లకు పైగా లంబాడి బంజారా ప్రజలు మాట్లాడే గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్ లో చేర్చాలని నిన్న అసెంబ్లీలో రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపడం జరిగిందన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమావాస్య అన్నదానం



**అల్వాల్, మార్చి 29 జనంసాక్షి):** అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం అమావాస్య అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం అల్వాల్ మండల కేంద్రంలోని ఐస్ ఫ్యాక్టరీ రోడ్డులో, సాయి బృందావన్ కాలనీ కమాన్ సమీపంలో జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్తా, ప్రధాన కార్యదర్శి బచ్చు నాగేష్ కుమార్ హాజరై, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, "అన్నం పరబ్రహ్మ స్వరూపం. అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న. అమావాస్య రోజున అన్నదానం చేయడం ఎంతో శ్రేష్టమైనది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మంచాల రవీందర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి జి. జగ్గయ్య, కోశాధికారి ఉప్పల నరేందర్, సభ్యులు అయితే సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది పండుగ శుభాకాంక్షలు

### మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి

**కీసర, మార్చి 29(జనం సాక్షి):** నాగారం మున్సిపాలిటీ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి. శనివారం ఆయన జనం సాక్షి విలేఖరి తో మాట్లాడుతూ నాగారం మున్సిపాలిటీ లోని ప్రజలందరూ కుటుంబ సభ్యులు వారి కుటుంబ సభ్యులతో ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. మన సంస్కృతి సాంప్రదాయాల ప్రకారం ఉగాది పండుగ తో కొత్త సంవత్సరం మొదలవుతుందని, పండుగ రోజున తీపి, చేదు, వగరు లతో తయారు చేసిన ఉగాది పచ్చడి నీ సేవిస్తామని అన్నారు. నాగారం మున్సిపల్ ప్రజలు కొత్త సంవత్సరంలో కష్టాలను పారదోలుతూ సుఖాలను కుటుంబ సభ్యులతో అనుభవిస్తూ జీవితాన్ని ఆనందంగా గడపాలని కోరుకుంటున్నట్టు నాగారం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు.

## నగరంలో ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ బ్రాంచుల విస్తరణ

ఖైరతాబాద్, మార్చి 29 (జనం సాక్షి) : దేశంలోని ప్రముఖ కే-12 విద్యా సంస్థలలో ఒకటైన ర్యాన్ ఇంటర్నేషనల్ స్కూల్ బ్రాంచుల విస్తరించడంలో భాగంగా హైదరాబాద్లో రెండు కొత్త అత్యాధునిక, ప్రపంచ స్థాయి సౌకర్యాలు గల క్యాంపస్లను ర్యా న్ గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మేడమ్ గ్రేస్ పిం టో ప్రారంభించినట్లు శనివారం ఒక ప్రకటనలో పే ర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ర్యాన్ ఇంటర్నే షనల్ గ్రూప్ కొంపల్లి, గండి మైసమ్మ ప్రాంతాలలో రెండు కొత్త క్యాంపస్లను ప్రారంభించామన్నారు. జాతీయ విస్తరణ వ్యూహంలో ముఖ్యమైన మైలు రాయిని సూచిస్తుందన్నారు. ఈ విస్తరణ, ఇప్పటికే నగరంలో కొండాపూర్, హబ్సిగూడ, మల్లాపూర్లో ని జాన్సన్ గ్రామర్ స్కూల్ క్యాంపస్లను(నిర్వహిం చే పాఠశాలలు) కలిగి ఉన్న గ్రూపు యొక్క గణనీ యమైన ఉనికిని బలపరుస్తుందన్నారు.